ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

# నవలా రచయిత్రి- సంబరాజు లీల

ఎస్. గాయత్రి,

పరిశోధక విద్యార్థి

Article Received: 05/04/2025 Article Accepted: 09/05/2025

Published Online: 09/05/2025 DOI:10.53414/Sahithyatharangini.2025.2297

## నవలా పరిచయం:

నవలా సాహిత్య చరిత్ర ఋగ్వేదం నుండి మొదలయింది." (నవలాశిల్పం, వల్లంపాటి వెంకట సుబ్బయ్య, పుట. 7) కళాపూర్ణోదయమే తొలి నవలగా కొందరు అభిప్రాయపడ్డారు. కానీ, ఇది పద్యరూపంలో ఉంది. తొలి తెనుగు నవలగా 'మహాశ్వేత'ను నిడదవోలు వెంకట్రావు పేర్కొన్నారు. ఇది 1867లో వెలువడింది. దీని రచయిత కొక్కొండ వెంకటరత్నం, అంతేకాదు, ఫోర్టు సెయింట్ జార్జ్ గెజిట్ లో తొలి తెలుగు నవలగా 'శ్రీరంగరాజ చరిత్ర'ను పేర్కొన్నారు. దీని రచయిత 'గోపాల కృష్ణమ శెట్టి'. ఈ నవల వచ్చిన ఆరు సంవత్సరాల తర్వాత వీరేశలింగం పంతులు నడుపుతున్న వివేకవర్ధని మాసపత్రికలో తాను రాసి 'రాజశేఖరచరిత్ర'ను ప్రచురించారు. అంతవరకు వచన ప్రబంధం అనే పేరుతో పిలువబడుతున్న ఈ రచనకు నవల అని కాశీభట్ల బ్రహ్మయ్య శాస్త్రి 'రాజశేఖర చరిత్ర విమర్శ' అనే గ్రంథానికి పీఠిక రాస్తూ... ఈ పేరును సూచించారు. ఆంగ్లంలో ఈ ప్రక్రియను 'నావల్' అంటారు. అదే విధంగా వీరు సంస్కృతంలో నవల అంటారు. 'నవ' అంటే కొత్తది. 'నవాన్ విశేషాన్ లాతి గృష్ణాతీతి' నవలా అనేది ఆర్యోక్తి.

ఇక తెలంగాణ ప్రాంతంలో మొదటి నవలా రచయితగా భాస్కరభట్ల కృష్ణారావు. వీరు వింత ప్రణయం, యుగసంధి, వెల్లువలో పూచిక పుల్లలు, భవిష్యద్దర్శనం అనే నవలలు రాశారు. తరువాత లోకమలహరి, గూడూరి సీతారామ్ శొంఠి కృష్ణమూర్తి, హీరాలాల్ మోరియా, బి.ఎన్.శాస్త్రి, దాశరథి కృష్ణమాచార్య, దాశరథి రంగాచార్యులు, వట్టికోట ఆళ్వారుస్వామి, అంతేకాదు 'అంపశయ్య' నవల పేరునే ఇంటిపేరుగా ప్రసిద్ధిపొందిన అంపశయ్య నవీన్ వరకు. మొదలగువారు తెలంగాణ నవలా సాహిత్యాన్ని పరిపుష్టం చేశారు.

తెలంగాణ ప్రాంతంలో రచనా రంగంలో మహిళల పాత్ర తక్కువే. అందుకే పాకాల యశోదారెడ్డి, మాదిరెడ్డి సులోచన, బొమ్మ హేమాదేవి, పోల్కంపల్లి శాంతాదేవి వంటి వారు మాత్రమే రచనలు చేశారు. పాకాల యశోదారెడ్డి తెలంగాణ మాండలికంతో కథలు రాశారు. మాదిరెడ్డి సులోచన, పోల్కంపల్లి శాంతాదేవి నవలలు రాశారు. తెలంగాణలో మొట్టమొదట

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

నవలా రచయిత్రిగా మాదిరెడ్డి సులోచనను చెప్పవచ్చు. వీరు 1965లో 'జీవనయాత్ర' అనే నవల రాశారు. ఇదే తెలంగాణ ప్రాంతంలో మహిళలు రాసిన మొదటి నవల. అంతేకాదు, వీరు మొట్టమొదటి తెలంగాణ సినిమా నవలా రచయిత్రి అని కూడా చెప్పవచ్చు. వీరు 1979లో రాసిన 'తరం మారింది' అనే సినిమాగా వచ్చింది. అలాగే పోల్కంపల్లి శాంతాదేవి 1966లో 'పాణిగ్రహణం' అనే నవల రాసింది. వీరు పూర్వ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా వాసి. వీరి నవలలు కూడా సినిమాగా వచ్చాయి.

నాగర్ కర్నూల్ జిల్లా ఏర్పడిన తరువాత వెలువడిన నవలా సాహిత్య స్వరూపం ఇలా ఉంది. ఈ నవలా సాహిత్యంలో వ్యక్తి ప్రధాన నవలలు, చారిత్రక నవలలు, కౌటుంబిక నవలలు, సామాజిక నవలలు, బాలల నవలలుగా విభజించారు. ఈ జిల్లాలోని ప్రఖ్యాత నవలలు ఉప్పునూతల కథ, ఈ సూర్యుడు అస్తమించడు, ఆరోగ్యమే మహాభాగ్యం, జీవన సమరం, పండుగ సాయన్న, వసుంధర, వినుత, రాధిక, జీవనవంశీ, బృందావనంలో మురళీగానం, జీవన కెరటాల్లో మానవ పోరాటం, ఉషస్సు, జీవితాన్ని మథిస్తే, నియంత్రణ, మైత్రేయి మొదలగునవి ఉన్నాయి. ఈ జిల్లాలో వచ్చిన మొదటి నవల "ఈ సూర్యుడు అస్తమించడు". దీని రచయిత గంగుల నరసింహారెడ్డి.

మహిళలు తెలుగు నవలా రచనల్లో 50వ దశకం తర్వాతనే వచ్చినట్లు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సలీం పేర్కొన్నారు. వీరు మూసీ సాహిత్య కదంబం అనే సంచికలో నవల అనే వ్యాసాన్ని రాశారు. అందులో ఈ విషయాలను వివరించారు. అంతేకాదు, తొలితరం నవలా రచయిత్రుల్లో రంగనాయకమ్మను పేర్కొన్నారు. "తెలుగు నవలా పరిణామక్రమంలో మహిళలు ఎక్కువగా నవలలు రాయడం 50వ దశకం తర్వాత ప్రారంభమైంది. 1950 నుండి 1970 వరకు గల కాలాన్ని సాంఘిక నవలా యుగమని చెప్పవచ్చు. రచయిత్రులలో ముందుగా పేర్కొనదగ్గవారు రంగనాయకమ్మ సంసారంలో ఉన్న సొగసుల్నీ, లొసుగుల్నీ సమానస్థాయిలో అద్భుతంగా చిత్రించిన రచయిత్రి రంగనాయకమ్మ." (కదంబం, మూసీ సాహిత్య సంచిక, సం. సాగి కమలాకరశర్మ, పుట. 265)

నాగర్కర్నూల్ జిల్లాలో పుట్టిన పాకాల యశోదారెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరు ఎందుకో మరి నవలా ప్రక్రియను సృష్టించలేదు. నా పరిశోధనలో లభించినంత వరకు నాగర్ కర్నూల్ జిల్లాలో సంబరాజు లీల మాత్రమే పలునవలలను రాశారు. అందుకే ఈ జిల్లా తొలి నవల రచయిత్రిగా సంబరాజు లీలను పేర్కొంటున్నాను.

సంబరాజు లీల 25 జులై, 1958లో పుట్టారు. వీరి తల్లి ఆండాళమ్మ తండ్రి నరసింహారావు. వీరు నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలం, అంతారం అనే

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

మారుమూల గ్రామంలో జన్మించారు. వీరికి ఇదే జిల్లాలోని బిజినేపల్లి మండలంలోని లట్టుపల్లి గ్రామ నివాసి సంబరాజు బాలకిషన్రావుతో వివాహం జరిగింది.

సంబరాజు లీల చిన్ననాటి నుండి ఏదో ఒకటి రాసేది. ఈ రాయడం వారి చిన్నమ్మ (అమ్మ చెల్లెలు) నుండి రావచ్చని రచయిత్రి అభిప్రాయపడింది. ఇలా దాదాపుగా 83 కథలు, 11 నవలలు రాశారు. వీరి కథలతో తంగేడు పూలు అనే కథాసంపుటిని ప్రచురించడం జరిగింది. అలాగే, రెండు నవలలు పుస్తకాలుగా ప్రచురించారు. మరో రెండు నవలలు జాగృతి వారపత్రికలో జన్మ అనే నవల, సాహితీ కిరణం సాహిత్య పత్రికలో దేవుడు వెలిశాడు అనే నవల ప్రచురించడం జరిగింది. ఆ నవలల్లోని కథను సంక్షిప్తంగా ఈ క్రింద తెలుపుతున్నాను. మిగిలినవి అముద్రితాలు.

**మైత్రేయి - నవల:**
మైత్రేయి నవల సంబంధమైంది. గ్రహాంతర వాసం నవల ఖగోళశాస్త్ర సంబంధమైంది. మైత్రేయి నవల మైత్రేయి, మిథున్, దీప్తి, ధర్మతేజ, భాను పాత్రలతో కథ నడుస్తుంది. మైత్రేయి అందమైన, తెలివి తేటలు గల అమ్మాయి. సామాన్య కుటుంబంలో జన్మించింది. అందం, తెలివితేటలతోపాటు అణుకువ, ఆత్మాభిమానం గలది. మైత్రేయి తల్లిదండ్రులు రాజ్యలక్ష్మమ్మ, వెంకటాచలపతి సంప్రదాయమైన కుటుంబం.

మిథున్ డాక్టర్, ఆస్తి, హోదా ఉందన్న అహంకారం. ఆడదాన్ని ఆటవస్తువులా భావించే మనస్తత్వం, అహంకారం గల వ్యక్తిత్వం గలవాడు. మిథున్ అహంకారంతో చేసిన అవమానానికి, మైత్రేయి ఆత్మాభిమానంతో సమాధానం చెప్పింది. తన అహంకారంపై దెబ్బ కొట్టిందన్న కోపంతో మైత్రేయిని పెళ్ళిచేసుకుంటాడు. ఆమెను ఏవిధంగానైనా తన అహంకారం ముందు తలవంచేలా చేయాలని ప్రయత్నిస్తాడు. కానీ, ఆమె తన ఆత్మాభిమానాన్ని నిలబెట్టుకుంటుంది. సహనంతో భర్తను మార్చుకునే ప్రయత్నం చేస్తుంది. కానీ, విఫలమవుతుంది. మిథున్ తన తోటి డాక్టర్ ముక్తను తీసుకొని అమెరికా వెళ్ళి సహజీవనం చేస్తుంటాడు. మైత్రేయిని పెళ్ళిచేసుకొని, తన స్టేటస్ కు సింబల్ బంగారు పంజరంలో చిలకలా మారుస్తాడు.

ధర్మతేజ గ్రూప్ వన్ పోలీస్ ఆఫీసర్. వీరిది మధ్యతరగతి సంప్రదాయ కుటుంబం. దీప్తి అందం, ఐశ్వర్యం, అహంకారం కలిగిన అమ్మాయి. ఐశ్వర్యవంతుల కుటుంబంలో జన్మించిన గారాల పట్టి. దీప్తి ఏదైనా కోరుకుంటే అది నెరవేర్చుకునే వ్యక్తిత్వం గలది. దీప్తి డబ్బున్నదన్న అహంకారంతో ధర్మతేజను ఇష్టం లేకపోయిన పెళ్ళిచేసుకుంటుంది. ఆరోజు రాత్రే ఇంటి నుండి వెళ్ళిపోతాడు ధర్మతేజ.

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

ఈ విధంగా భిన్న మనస్తత్వాలు కలిగిన మైత్రేయి, మిథున్, దీప్తి, ధర్మతేజకు అనే జంటలు పెళ్ళి అనే బంధానికి బంధీలుగా మారినారు. కానీ, సుఖం, సంతోషం లేకుండా అందరు ఒంటరిగా జీవితాలు గడుపుతున్నారు. మైత్రేయి, ధర్మతేజకు మధ్య స్నేహం ఏర్పడి పెళ్ళి చేసుకోవాలనే ఆలోచన ఏర్పడుతుంది. మైత్రేయి, మిథున్తో; ధర్మతేజ దీప్తితో విడాకులు తీసుకోవడానికి సిద్ధమవుతారు. మిథున్, దీప్తిలకు దగ్గర బంధువైన భాను వీరి విడాకుల కేసును వాదిస్తుంది. భానుకు మిథున్ చెడు అలవాట్ల గురించి, దీప్తి అహంకారం గురించి బాగా తెలుసు. వారి లాయర్ కాబట్టి నచ్చచెప్పే ప్రయత్నం చేసింది. కానీ లాభం లేకుండా పోయింది. మైత్రేయి, ధర్మతేజ ఇద్దరు వారి కుటుంబసభ్యులు, సమాజం నుండి వచ్చే ప్రశ్నలను ఎదుర్కొని చివరికి మైత్రేయి, ధర్మతేజల వివాహంతో ఈ నవల ముగుస్తుంది.

**గ్రహాంతర వాసం - నవల :**

ఈ నవలను సంబరాజు లీల గారు రచించారు. ఈ నవల చాలా విభిన్నమైనది. ఇందులోని అంశాలు ప్రాచీన భారతదేశం, ఆధునిక భారతదేశం మధ్యగల భేదాలను తెలియజేస్తాయి. ఇందులో మొత్తం 16 భాగాలు ఉన్నాయి.

ఈ నవల రక్షక్ అనే శాస్త్రజ్ఞుడు టెలిస్కోప్లో వేరే గ్రహంలో మనుషులు ఉన్నట్లు గమనించడంతో ప్రారంభమవుతుంది. ఆ టెలిస్కోపులో ఇద్దరు మనుషులు కనిపించారు. కొద్ది సేపటి తరువాత వారు కనిపించలేదు. ఈ విషయాన్ని తన స్నేహితులు ఆర్యభట్ట, భాస్కరాచార్య, ద్వైపాయన్లకు చెప్పాడు. కొన్ని రోజుల పాటు వారి కోసం చూశాడు. కానీ వారు కనిపించలేదు. కొన్ని రోజుల తరువాత వారు తిరిగి కనిపించారు. ఈ విషయాన్ని రక్షక్ వారు స్నేహితులు అందరూ చూశారు. కనిపించి అదృశ్యమైనవారు మనుషులా? వేరే గ్రహవాసులా? దేవతలా? అని పరిపరి విధాలుగా ఆలోచిస్తున్నారు. మన పూర్వీకులు తెలిపినట్లు 14 లోకాలుంటాయంటారు కదా! ఆ లోకాలకు సంబంధించిన వారా? అని తర్జన భర్జనలు పడుతుండగా వీరి మాటలు వినిన ఆ గ్రహాంతర వాసులు వీరి వెనక నిలబడి మేము వేరే గ్రహం వాళ్ళం కాము. మేము ఈ భారతదేశ వాసులమే. మీరు మా వెంట పదిరోజులు వస్తే మేము ఎవరం? మీరు చూసిన ఆ ప్రాంతం అన్ని విషయాలు తెలుసుకోవచ్చని వారిని రమ్మన్నారు. రక్షక్ తన స్నేహితులు తమ విధులకు 10 రోజులు సెలవు తీసుకొని వెళ్ళారు.

రోదసి నౌకలో రక్షక్, ఆర్యభట్ట, భాస్కరాచార్య, ద్వైపాయన్ నలుగురు వీరిని తీసుకొని వెళ్ళుటకు వచ్చినవారు బోధానందుడు, జమదగ్ని ప్రయాణమయ్యారు. ఆ రోదసి నౌక ఎన్నో గ్రహమండలాలు, నక్షత్రమండలాలు, సూర్యమండలం దాటి వెళ్తూ ఉంది. విశ్వాంతరాళం అంచుల దాకా ప్రయాణిస్తున్నారు. ఎక్కడికి వెళ్తున్నాం అని వారు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

అడిగారు. దానికి సమాధానం మన ప్రాచీన భారతదేశాన్ని, మన పూర్వీకులు మనకు అందించిన జ్ఞాన సంపదను చూపించడానికి తీసుకువెళ్తున్నాం అన్నారు.

మన ప్రపంచం పుట్టక ముందే, మన భారతదేశంలో వేదాలు, వేదాంగాలు, ఉపనిషత్తులు, శాస్త్ర గ్రంథాలు అన్నీ ఉన్నాయి. వ్యాసమహర్షి, అగస్త్యుడు, ఈశ్వర పండితుడు, భృగుమహర్షి, కణాదుడు, గర్గుడు, వరాహమిహిరుడు, కౌటిల్యుడు, భాస్కరాచార్యుడు, చరకుడు వంటి గొప్ప మహర్షులను కన్న నేల ఇది. మహా గ్రంథాలు, మహాఋషులకు నెలవైన 'బంగారు చిలక', 'రత్న గర్భ', 'జగత్ గురువు'గా పేరు పొందినది. పాశ్చాత్యుల దండయాత్రల కారణంగా మన భారతదేశ విజ్ఞాన సంపదను వారి వారి దేశాలకు తరలించారు, మిగతా సంపదను నాశనం చేశారు. మన దేశ సంస్కృతి, సంప్రదాయాలను విచ్ఛిన్నం చేసి మతం, కులం పేరు మీద భారతీయుల మధ్య గొడవలు సృష్టించి మనదేశాన్ని పీల్చి పిప్పి చేశారు. వారి విద్యను, వారి మత, సంస్కృతులను పాటించేలా చేశారు. వారు మనదేశాన్ని విడిచి వెళ్ళినా మనం వారినే అనుసరిస్తూ జీవిస్తున్నాం. మనదేశం ఎప్పుడో కనిపెట్టిన విషయాలను మరిచిపోయి ప్రపంచదేశాలవారు కనుగొన్నారని మనం వారి వెంట పరుగులు తీస్తున్నాం. ఈ భారతాన్ని మార్చాలని అనుకున్నాము అని చెప్పారు.

మన ప్రాచీన భారతంలో గ్రంథాలయాలు, విశ్వవిద్యాలయాలు నలందా, తక్షశిల, ఉజ్జయినీ, నాగార్జున లాంటి విద్యాలయాలు ఉన్నాయి. విదేశీ దండయాత్రల కారణంగా వాటిని నాశనం చేశారు. కొన్ని సంస్కృత గ్రంథాలను తరలించారు. ఆ విశ్వవిద్యాలయ వారసులు ఎనిమిది మందిలో నలుగురు స్త్రీలు, నలుగురు పురుషులు కలిసి తిరిగి తమ ప్రాచీన భారతదేశాన్ని పునఃనిర్మించాలని చేసిన ప్రయత్నమే ఈ కొత్త విశ్వంతరాళం. ఆ ఎనిమిది మంది, ఎనిమిది వందల మంది వారసులను తయారుచేశారు. అప్పుడు మిగిలిన గ్రంథాలన్నింటిని సేకరించి, దేశవిదేశాల నుండి తెప్పించి గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రాచీన భారతం స్వర్ణయుగంగా, రత్నగర్భగా, బంగారు చిలుకగా ఎలా ఉన్నదో ఆ విధంగానే పునఃనిర్మించారు.

ప్రస్తుతం భారతదేశంలో ఉన్న పరిస్థితులను మార్చి స్వార్థ రాజకీయాలకు స్వస్తి చెప్పి మన ప్రాచీన భారతదేశాన్ని పునః నిర్మించాలనే మిమ్మల్ని తీసుకువచ్చాం. మీరూ సహకరించాలని ఇప్పుడు గ్రహాంతరంలో నిర్మించిన సృష్టి భారతదేశంలో జరగాలని చెప్పారు. రక్షక్ వారి స్నేహితులు కూడా ఆ ప్రాచీన భారతదేశ నిర్మాణానికి మేము పాటు పాడతాం అని చెప్పారు. ఆ గ్రహాంతర వాసం చేసి వచ్చి రోదసి నౌక దిగగానే మన భారతదేశ ప్రధానమంత్రి, రాష్ట్రపతి, దేశ ప్రతినిధులు వారికి పూలగుత్తులతో స్వాగతం పలికారు. రక్షక్ వారి స్నేహితులు ఆశ్చర్యంతో ప్రశ్నించారు? మేము వెళ్ళిన సమాచారం మీకు ఎలా

తెలిసింది అని? మీరు వెళ్ళినప్పటి నుండి మా పరిశోధన జరుగుతూనే ఉంది. ఆ ప్రాచీన భారతావని నిర్మాణానికి మేమంతా సిద్ధమే అని చెప్పటంతో నవల ముగుస్తుంది.

**జన్మ నవల :**

'జన్మ అనే నవల "సరోగసి" ద్వారా మాతృత్వాన్ని ప్రసాదించిన కథ ప్రస్తుతకాలంలో ఒత్తిడితో కూడిన చదువులు, ఉద్యోగాలు, రసాయనాలతో కూడిన నాణ్యత లేని ఆహారపదార్థాలు, వాతావరణ కాలుష్యం, జన్యుపరమైన కారణాల కారణంగా అమ్మతనానికి నోచుకోలేకపోతున్నారు చాలామంది స్త్రీలు.

ఈ నవలలో మూడు జంటలు ఉషా-అనిరుద్ధ్, కుంతల-దుష్యంత్, రాష్ట్రోయ్-గాంధారి. వీరికి సంతానానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. ఆ సమస్యల కోసం "పృథ్వీ ప్రతి సృష్టి" అనే సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్కు వెళతారు. అక్కడ డాక్టర్ వరద ఈ సంతాన సమస్యల గురించి చూస్తుంది. ఆ డాక్టర్ను కలుస్తారు. వారికి అవసరమైన పరీక్షలు నిర్వహించి IVF, IUI, సరోగసి వంటి వైద్య విధానాల గురించి చెపుతుంది. కుంతల-దుష్యంత్ విషయంలో అవకాశం ఉన్నా అంగీకరించరు. అంతకుముందే కుంతల ఆడపిల్ల అని తెలిసి అత్తగారివల్ల అబార్షన్ చేయించుకుంటుంది. ఈసారీ మళ్ళీ ఆ ప్రాణాన్ని తీయాల్సివస్తుందేమోనన్న భయంతో, అనుమానంతో సరోగసికే ఒప్పుకుంటుంది.

ఉషా-అనిరుద్ధ వారి ఉద్యోగాల ఒత్తిడి, కాలుష్యం, ఆహారపు అలవాట్లు, గతంలో ఉష చేసిన తప్పుల కారణంగా సంతానలేమి ఏర్పడింది. అలాగే రాష్ట్రోయ్ - గాంధారి విషయానికొస్తే రాష్ట్రోయ్ చిన్నప్పుడే మశూచి కారణంగా భవిష్యత్తులో పిల్లలు పుట్టరని చెప్తారు. గాంధారి ఆ విషయం తెలిసి కూడా పెళ్ళి చేసుకుంటుంది. కానీ ప్రతి స్త్రీ అమ్మ కావాలనుకుంటుంది కాబట్టి తను కూడా "అమ్మ" అనిపిలిపించుకోవాలని అనుకుంటుంది. దాని కోసం రాష్ట్రోయ్-గాంధారి మరియు ఉషా- అనిరుద్ధు కూడా "సరోగసి" మదర్ కావాలని చెప్తారు. ఈ ముగ్గురి దంపతులను చూసింది, పరీక్షించింది డాక్టర్ వరద.

నాగరిక సమాజానికి దూరంగా ఉన్న ఒక మారుమూల గిరిజన తాండ. ఆ తాండాలో జన్మించిన అమ్మాయి గీరా. ఈమె తల్లిదండ్రులు తక్యా, భీమ్లానాయక్. గీరాకు ఊహ తెలియని వయస్సులో వివాహం జరిగింది. కుటుంబాల మధ్య గొడవ కారణంగా విడాకులు తీసుకున్నారు. గీరా జీవితంతో వివాహం విఫలమైంది. నాగరికత, ఆధునికత కారణంగా వారి తాండాలో మార్పులు వచ్చాయి. దాని కారణంగా గీరా చదువుకోవాలని పట్నం వచ్చి పి.జీ. చేస్తుంది. వారి తల్లిదండ్రులు మొదట ఒప్పుకోకపోయిన తరువాత ఒప్పుకున్నారు. గీరా తల్లిదండ్రులు వలసకూలీగా వేరే ప్రాంతాలకు వెళ్ళేవారు కాబట్టి తను ఆడపిల్లల ఆ హాస్టల్ ఉండి చదువుకొంది. ఆ హాస్టల్లో ఉండే ఆడపిల్లలకు "ఒకరోజు డబ్బు

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

సంపాదించడం ఎలా?" అనే ఒక ఎస్.ఎం.ఎస్. వచ్చింది. ఆ ఎస్.ఎం.ఎస్ పంపించిన డా॥ వరదను గీరా మరియు తన స్నేహితురాలు వెళ్ళి కలిసారు. ఈ సరోగసి విషయం గురించి మాట్లాడుకున్నారు. అనుమానాలు నివృత్తి చేసుకున్నారు.

భారతదేశానికి చెందిన ఒక శాస్త్రవేత్త వ్యాస్. అమెరికాలోని నాసాలో పనిచేస్తున్న "చంద్రయాన్" విజయం గురించి అభినందిస్తూ అమెరికా ప్రెసిడెంటు మాట్లాడి, నీయంత గొప్ప శాస్త్రవేత్తలను వారసులుగా ఈ ప్రపంచానికి అందించమని చెప్పాడు. నా ఈ పరిశోధనలకు నా పెళ్ళి అడ్డవుతుందని ఆ విషయం గురించి ఆలోచించలేదని చెప్పాడు. ప్రస్తుత క్లోనింగ్ వంటి వైద్య విధానాల ద్వారా కూడా వారసుణ్ణి ఇవ్వొచ్చని చెప్తాడు. దానికి భారతదేశ అనుమతిని తీసుకుంటామని చెప్పాడు. మొదటి వారసుడు భారతదేశానికి చెందినవాడు కావాలని చెప్పడంతో యు.ఎన్.ఓ. కూడా అంగీకరించింది. ఆ విషయం గురించి తల్లి సత్యవతితో మాట్లాడగా తల్లి పెళ్ళి చేసుకుని వారసుణ్ణి అందించమని కోరుతుంది. తల్లి కోరిక మేరకు పెళ్ళికి ఒప్పుకుంటాడు. కానీ నా పరిశోధనలకు అడ్డం కానీ అమ్మాయి కావాలి మరియు ఆ అమ్మాయి జీవితానికి కావలసిన ఆర్థిక, సామాజిక హోదా కల్పిస్తాను అని చెప్తారు. తల్లి సరేనని ఒప్పుకుంటుంది. సత్యవతి చిన్నకొడుకు-చిన్నకోడలు రాష్ట్రాయ్-గాంధారి వారికి పిల్లలు లేరు. వారు సరోగసి కోసం ప్రయత్నం చేస్తున్నారు.

గీరా ఒకరోజు ఒంటరిగా వెళ్ళి డా॥ వరదను కలిసి సరోగసికి ఒప్పుకుంటుంది. మూడు జంటలకు సంబంధించిన పిండాలను మోస్తానని చెప్తుంది. ఆ డబ్బులతో మోడుబారిన తన జీవితాన్ని మళ్ళీ పెళ్ళి చేసుకొని కొత్త జీవితం మొదలు పెట్టాలని అనుకొంటుంది.

గీరా, సత్యవతి టి.వి.లో ఇచ్చిన వ్యాస్ పెళ్ళి ప్రకటన చూస్తుంది. అక్కడ ఇచ్చిన ఫోన్ నంబరు ఫోన్ చేసి సత్యవతి ఇంటికి వెళ్ళి పెళ్ళి గురించి మాట్లాడి ఒప్పుకుంటుంది. అలాగే తనకు పదినెలల సమయం కావాలని అడుగుతుంది. తను సరోగసి మదర్గా అగ్రిమెంటు చేసుకొన్న విషయం సత్యవతికి చెప్తుంది. ఎందుకంటే భవిష్యత్లో ఎటువంటి అనుమానాలు రాకుండా కుటుంబంతో సంతోషంగా ఉండాలని సరోగసి విషయం చెప్తుంది. సత్యవతి దానికి ఒప్పుకుంటుంది.

సరోగసి అగ్రిమెంట్ ప్రకారం ఆ మూడు జంటల పిండాలను మోస్తుంది. అందులో ఉషా-అనిరుద్ధకు చెందిన మగపిల్లవాడు, కుంతల-దుష్యంత్ల మగ పిల్లవాడు, గాంధారి -వ్యాస్లకు చెందిన కవల ఆడపిల్లలకు జన్మనిస్తుంది. ముగ్గురి పిల్లలను వారి డి.ఎన్.ఏలతో పరీక్షించి, వారికి అప్పగిస్తుంది. నాలుగో ఆడపిల్లను డా॥ వరద గీరాకు పెళ్ళి కానుకగా ఇస్తుంది. ఎవరైనా ఆడపిల్ల ముందు భర్తకు భార్యవుతుంది. కానీ గీరా మాత్రం మొదట

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)
సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

వ్యాస్ బిడ్డకు తల్లై, తరువాత భార్య అవుతుంది. వ్యాస్ భారతదేశానికి మొదటి వారసత్వాన్నిచ్చే తన మాట నిలబెట్టుకున్నాడు. అది గీరా పూర్తి చేసింది.

**దేవుడు వెలిశాడు - నవల :**
కళ్యాణి, రంగారావులు దంపతులు. వీరిద్దరు ఉపాధ్యాయులు. వీరికి ఇద్దరు కొడుకులు లలిత్ ప్రకాశ్, సూర్యపుత్రి. వీరికి ఒక అమ్మాయి కూడా ఉంది. మొదట అబ్బాయి, అమ్మాయి తరువాత చాలా సంవత్సరాలకు సూర్యపుత్రి పుట్టాడు. పెద్దబ్బాయికి, కూతురికి పెళ్ళిళ్ళయి పోయి జీవితంలో కూడా స్థిరపడ్డారు. పెద్దబ్బాయి మండల అధికారిగా, పెద్దకోడలు విశాల బ్యాంకు ఉద్యోగిగా పనిచేస్తున్నారు. రోజు ఉదయం లేస్తూనే ఎవరి పనుల్లో వారు నిమగ్నమై తొమ్మిది గంటలకల్లా ఎవరి ఉద్యోగాలకు వారు వెళ్ళిపోతారు. ఆ ఇంట్లో చిన్నవాడు సూర్యపుత్రి పదవ తరగతి స్కూల్ మొదటి ర్యాంకులో పాసయ్యాడు. ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. ఇంట్లో వారందరూ ఐ.ఐ.టి. చదివి, అమెరికా వెళ్ళి బాగా డబ్బు సంపాదించమని చెప్తున్నారు. కానీ ఇప్పటికే ఇంట్లో ఉన్న వారందరు ఉద్యోగాలు చేస్తూ బాగానే సంపాదించారు. ఉరుకుపరుగుల జీవితంలో ఎవరికి ఏం జరిగినా పట్టించుకోకుండా పనిచేస్తున్నారు. సూర్యపుత్ర్కు ఐ.టి.ఐ. ఇష్టం లేదు. ఇంట్లో వారి ఒత్తిడితో ఏదో చదువుతున్నాడు. వారి ముందు నటిస్తున్నాడు అంతే. ఏదో వ్యాపారం చేయాలని ఇష్టం. ఈ ఉద్యోగాలు అతనికి ఇష్టం లేదు. కానీ ఇంట్లో వారి మాట కాదనలేడు కాబట్టి నటిస్తున్నాడు.

ఈ విధంగా ఒక రోజు తన స్నేహితులతో కలిసి ఒక ఆలోచన చేస్తాడు. ఆ రోజు సూర్యపుత్రి ఇంటర్ రిజల్ట్. ఉదయం ఆలస్యమైందనీ తండ్రి లేవమని చెప్తున్నాడు. సూర్యపుత్రి ఏదో కలవరిస్తున్నట్లు మాట్లాడాడు. "ఈశాన్య మూలానా శివుడున్నాడు. ఆ శివుడికి అభిషేకం చేయాలి. లేకపోతే వంశం నిలబడదు" సూర్యపుత్రి నిద్రలో అని చెప్పాడు. ఆ మాట కుటుంబసభ్యులు విన్నారు. ఇప్పటికే విశాలకు పిల్లలు కలగలేదు అని అందరు ఆ శివలింగం గురించి ఆలోచనలోపడ్డారు. అయినా ఎవరి ఉద్యోగాలకు వాళ్ళు వెళ్ళారు. ఆ మరుసటి రోజు ఆదివారం మంచినీళ్ళు రాకపోవడంలో నల్లాగుంత త్రవ్వించగా అక్కడ శివలింగం బయటపడింది. ఆ సమయంలోని విశాల కళ్ళు తిరగడం, గర్భవతి అని తెలవడం అన్ని యాదృచ్ఛికంగా జరిగిపోయాయి. ఆ శివలింగం స్థాపించి ఊరు వారు పూజలు మొదలుపెట్టారు. సూర్యపుత్ర్ని దేవునిగా భావించడం మొదలు పెట్టారు. మీడియా వారు కూడా రావడం మరింత ప్రచారం పెరిగిపోయింది.

ఎప్పుడూ చదువు, చదువు అని సూర్యపుత్ర్పై తెచ్చే ఒత్తిడిని తగ్గించుకోవాలని చెప్పిన ఒక అబద్ధం ఇలా మారిపోయింది. కాలం గడుస్తుంది. అందరూ తనని దైవత్వం కలిగిన బాలునిగా చెప్పుకుంటున్నారు. ఇలా ఉండగా ఒక రోజు తన స్నేహితులతో బైకుపై

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి

(తెలుగు పరిశోధన పత్రిక)

Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.

A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

వెళ్ళారు. ప్రమాదానికి గురయ్యారు. బండి నడిపిన సూర్యపుత్రి కొన్ని దెబ్బలతో బయటపడ్డాడు. కానీ స్నేహితులిద్దరూ చనిపోయారు. ఆ తల్లిదండ్రుల బాధను చూసిన సూర్యపుత్రి తనను ఎందుకు బ్రతికించావని ఆవేదన చెందుతాడు. ఆ శివుని ముందు యోగముద్రలో కూర్చోని మనసు ప్రశాంతంగా మారే వరకు ధ్యానం చేసుకున్నాడు.

అలాగే పూజారి గారి తల్లి సరస్వతమ్మ తన మరణం గురించి సూర్యపుత్ర్ని అడిగితూ ఏదో హాస్యంగా చెప్తాడు. ఆ విధంగానే జరుగుతుంది. ఈ యాదృచ్ఛిక సంఘటనలకు సూర్యపుత్రు దైవత్వం ఉందని అందరూ అభివర్ణిస్తున్నారు. సూర్యపుత్రి, మహతి అనే అమ్మాయిని ఇష్టపడతాడు. కానీ ఎవరికి చెప్పడు. మహతీ కూడా సూర్యపుత్ర్ని ఇష్టపడుతుంది. వారి తల్లిదండ్రులకు చెప్తుంది. ఇంట్లో వారు అంగీకరించరు. వేరే సంబంధాలు చూస్తారు. అందుకు మహతీ చనిపోతుంది. మహతీ మరణం సూర్యపుత్ర్కు మరింత బాధను మిగిల్చింది. ఆ బాధలో శివలింగం ముందు కూర్చొని ధ్యానం చేసుకుని మహతి తనలో ఐక్యమైనట్లు భావించుకొని, ప్రశాంతత పొందుతాడు.

ఈ విధంగా తన రోజు దినచర్యలో భాగంగా శివుణ్ణి ధ్యానించడం, గొప్ప గొప్ప మహా గ్రంథాలను చదవడం అలవాటైపోయింది. ఒక గొప్ప తాత్వికవేత్తగా, మహాజ్ఞాన సంపన్నుడిగా మారిపోయాడు సూర్యపుత్రి.

**ముగింపు:**

సంబరాజులీల పుస్తకరూపంలో ప్రచురించిన నవలలు 'గ్రహాంతరవాసం', 'మైత్రేయి'లు. అదే విధంగా సాహితీ పత్రికలలో ప్రచురించిన 'జన్మ', 'దేవుడు వెలిశాడు' అనే నవలల్లో ఇతివృత్తాలు భిన్న కోణాలలో ఉన్నాయి. గ్రహాంతరవాసం మన పూర్వుల నుండి నేటి వరకు మన ప్రాచీన చరిత్ర. ఈ నవలలో కింద ఏడు పైన ఏడు మొత్తం పద్నాలుగు లోకాలు ఉన్నాయని తెలియజేశారు. అలాగే, మైత్రేయి నవలలో మారిపోతున్న జీవన విలువలు, ఇష్టాలు, అయిష్టాలు, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు వీటిని ఉపయోగించుకొని జీవితాల్ని ఎలా ఫలవంతం చేసుకోవాలో వివరించారు. మరో నవల జన్మ (మాతృదానం) నేడు విచ్చలవిడిగా విస్తరిస్తున్న సంతానసాఫల్య కేంద్రాలు గురించి రాశారు. ఈ నవలను జాగృతి వారపత్రిక ప్రచురించింది. ఈ నవలకు రచయిత్రి పెట్టిన పేరు మాతృదానం. కానీ, జాగృతి పత్రికవారు దీనికి జన్మ అనే పేరుతో ప్రచురించారు. మరో నవల 'దేవుడు వెలిశాడు'. ఈ నవలలో తల్లిదండ్రులు కోరినట్లు పిల్లలు ఎదగరని చెప్పారు. సకల సౌకర్యాలను కల్పించినా చదువులో ఆసక్తిని కల్పించలేమని నిరూపించింది.

లీల ఇంకా వేట, తప్పటడుగులు, నర్తనశాల, ఇలా చాలా నవలలు రాశారు. ఇవి అముద్రితాలు. ఇందులో 'వేట' అనే నవలలో అడవుల్లో తిరుగుతూ జీవితాల్ని వ్యర్థపరచుకుంటున్న యువతను కథావస్తువుగా తీసుకున్నారు. అలాగే, 'తప్పటడుగులు'

ISSN:3048-5908 Impact Factor:5.379(SJIF)

సాహిత్య తరంగిణి
(తెలుగు పరిశోధన పత్రిక)
Indexed in: Google Scholar, Academia, Internet Archives etc.
A Peer-Reviewed Telugu Journal; Volume-2, Issue-2, (April-June), 2025

అనే నవలలో పేరు కోసం, కీర్తి కోసం, భర్త చాటున మరో పురుషుడితో సంబంధం పెట్టుకొని తన జీవితాన్ని అస్తవ్యస్థం చేసుకున్న ఓ యువతి జీవితాన్ని నవలా వస్తువుగా తీసుకున్నారు. 'నర్తనశాల' అనే నవలలో యుక్తవయస్సులో ఉన్న స్త్రీలు కళాకారుల పేరిట ఎలాంటి ఇక్కట్ల పాలవుతున్నారో చెప్పింది.

సంబరాజు లీల రచించిన జన్మ అనే నవలకు జాగృతి పత్రిక మొదటి బహుమతిని ఇచ్చింది. 'ఓ గూటి కథ'కు ముట్నూరి కమలమ్మ అవార్డు, వీరి మొదటి కథ 'అమ్మ'కు రంజన్-కుందుర్తి అవార్డులు లభించాయి. జాగృతి, సాహితీ కిరణం, నవ్య, ఆలిండియా రేడియా, రేపటికోసం, ఆంధ్రభూమిల ద్వారా పలు బహుమతులు వీరు గెలుచుకొన్నారు.

**ఆధార గ్రంథాలు:**

1) నాగర్కర్నూల్ జిల్లా సాహిత్యం సమగ్ర అధ్యయనం పరిశోధనా గ్రంథం - డా॥వేముల నారాయణ, 2023
2) మైత్రేయి నవల - సంబరాజు లీల, 2022
3) గ్రహాంతరవాసం సంబరాజు లీల, 2024
4) రచయిత్రితో ముఖాముఖి సంబరాజు లీల, 26-01-2025
5) జాగృతి సాహిత్య వారపత్రిక - జన్మ నవల, 2024
6) సాహితీ కిరణం-సాహిత్య మాసపత్రిక దేవుడు వెలిశాడు, 2023